విజయ సింధూరము
రిజిష్టర్డు
స్త్రీలహిస్టీరియా, కుసుమ
వ్యాధులను హరించును.
వెలము రు 4-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు: ఏలూరు

ఆంధ్రపత్రిక

3170 60

పిల్లలు ఆరోగ్యముగా యుండుటకు
పసిపిల్ల గ్రైప్ సిరప్
పిల్లలు ఆరోగ్యముగా యుందురు
మిమ్మల్ని ఉందు వద్ద దొరకును

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 31 MONDAY 3rd MAY 1948 వెల ఒక అణా { Founder: K Nageswara Rao

యథాతథపు ఒడంబడికకు విరుద్ధంగా నిజాం ప్రభుత్వ సైనిక సమీకరణ

"కాశ్మీరు శత్రు నిశ్శేషము గువరకు సైనికచర్యలను కొనసాగింతుము"

కాంగ్రెస్ వాలంటీర్లపై కమ్యూనిస్టుల దౌర్జన్యం

ముగ్గురికి తీవ్ర గాయాలు

నిడుబ్రోలు, మే 2: గుంటూరు జిల్లా కాంగ్రెసువారు జూపూడిలో నిర్వహించు చున్న సేవాదళ శిబిరంలో శిక్షణపొందు చున్న వలంటీర్లు 6 గురు నిన్నను శిబిరము నకు పోవుచుండగా ఆప్రాంత కమ్యూనిస్టులు వారిని కర్రలతో బాదిరని శ్రీ గోగినేని లక్ష్మీనారాయణ గారు తెలుపుచున్నారు. ముగ్గురు వలంటీర్లు తీవ్రముగ గాయపడి రని, వారిని పొన్నూరు ఆస్పత్రికి చేర్చ కుండకూడ కమ్యూనిస్టులు యడ్డుపడిరని వారు తెలుపుచున్నారు. తామును మరి ఒకరును, ఆ శిబిరమునకు వెళ్ళిచూసిరని, కమ్యూనిస్టులు చేసిన ఘోరములను గురించి వాలంటీర్లు చెప్పగావినిరని, కమ్యూనిస్టులు ఆ శిబిరమును ముట్టడించిరనీ, పోలీసు బందోబస్తుతో గాయపడినవారిని పొన్నూరు ఆస్పత్రికి తీసుకవచ్చిరని కూడ వారు తెలుపుచున్నారు. జూపూడి, తాడి పర్రు గ్రామము లందలి కమ్యూనిస్టులు గ్రామస్థులపై దౌర్జన్యములు జరిపెదమని భయపెట్టుచుండిరనీ, ప్రభుత్వము వెంటనే పూనుకొని వీరిపీడ తొలగించవలెనని వారు విజ్ఞప్తి చేయుచున్నారు.

ఆటంబాంబుల ప్రమాదంనుంచి తప్పించుకోడానికి

చికాగో, మే 1: ఆటంబాంబుల ప్రమాదంనుంచి తప్పించుకోడానికిగాను ఇక నుంచి పట్టణాలను పెంచేకంటె ఐదేసి మైళ్ళ దూరంలో చిన్న చిన్న బస్తీలను నిర్మించడం మంచిదని ఒక యమెరికన్ నగర నిర్మాణ నిపుణుడు ఒక వ్యాసంలో సూచించినాడు.

భద్రతామండలితీర్మానంయెడప్రభుత్వ వైఖరిని వివరిస్తూ నెహ్రూ ప్రకటన

సమితి నిర్ణయము శాసనచర్య గాదని శ్రీ గోపాలస్వామి అయ్యంగారి వివరణ

న్యూఢిల్లీ, మే 1: "కాశ్మీరు సమస్యా పరిష్కారమునకు రెండే మార్గములు ఉన్నవి. ప్రస్తుతము భారతదేశము సాగించు చున్న సంగ్రామము ఒక మార్గము. రెండవది ఇతర పరిష్కార పద్ధతులను ఆచరించుట. మేము రెండు పద్ధతులను చూచితిమి. యుద్ధమును కొనసాగించుచుంటిమి. కాశ్మీరు సంస్థానమును శత్రునిశ్శేషము చేయుటకు యుద్ధమును సమర్థతతో, ఫలప్రదముగ కొనసాగింప నిశ్చయించితిమి. యుద్ధ గమనమును త్వరితముచేయ తీర్మానించుకొంటిమి. శాంతి, క్రమబద్ధమైన పరిస్థితులు ఏర్పడిన అనంతరము ఇతర చర్యలను తీసుకొనెదము" అని భారత అధినివేశ ప్రధానామాత్యుడు పండిత జవహర్లాల్ నెహ్రూ భారత ప్రభుత్వ భవిష్యద్విధానమును నేటి సాయంకాలము పత్రికా విలేఖరులకు వివరించిరి.

భద్రతామండలి కాశ్మీరు చర్చలయందు భారత ప్రతినిధివర్గ నాయకుడుగ వ్యవహరించిన శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగార్ కూడ ఈ గోష్ఠిలో పాల్గొనిరి. విలేఖరు లడిగిన ప్రశ్నలకు సమాధాన మొసగుచూ సమితి ప్రధాన కార్యదర్శి వారికై వారుగ ఏ పనిని ప్రారంభించి అసాంతము కొనసాగింప వీలుగాదనిరి. "భారత ప్రభుత్వము చేయవలసిన పనులని, భద్రతామండలి కొన్నింటిని సూచించియుండెను. ఆ పనుల చేయుటకు భారత ప్రభుత్వము సమ్మతించిన తదుపరే సమితి కార్యదర్శి భద్రతా మండలి తీర్మానాంశములను అమలుజరుపుటకు ఉపక్రమించ గలడు" అని శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ స్పష్టము చేసిరి.

"భద్రతామండలి తీర్మానమునందలి కొన్ని భాగములు భారత ప్రభుత్వమునకు సమ్మతముగావని శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ స్పష్టముచేసియుండెను. కాశ్మీరు ప్రజలకు, ప్రభుత్వమునకు, ప్రపంచమునకు మే మిచ్చియుండిన పూచీలకు విరుద్ధముగ నున్నది. మేము ఇప్పటివరకు అనుసరించిన విధానములకు ప్రతికూలముగ నున్నవి. కనుక మేము ఆ తీర్మాన భాగముల నంగీకరించి అమలు జరుపజాలము." అని పండిట్ నెహ్రూ స్పష్టపరచెను. భారత ప్రతినిధివర్గ సభ్యు లందరు, సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్‌సహా, తిరిగి వచ్చిన పిమ్మట ఈ విషయమును సమగ్రముగ విచారించెదమని వల్లడించి, ప్రభుత్వము లోగడ నిర్వచించిన విధాన ప్రాతిపదిక, మూలసూత్రములందు మాత్రము ఎట్టి మార్పు ఉండదని ఉద్ఘాటించెను.

ఐక్యరాజ్యసమితియందేమి జరిగియున్నప్పటికిని భారతదేశము ఈ ప్రపంచ సంస్థనుండి విరమించుట జరుగదని ప్రధానామాత్యుడు ప్రకటించెను.

అత్యంత క్లిష్టపరిస్థితి ఏర్పడినదని చెప్పి, భారత ప్రభుత్వ ప్రకటనలకు భద్రతామండలి ఏవిధముగ ప్రవర్తించునో ముందుగ చెప్పుట సాధ్యముగాదనిరి. ముమ్మందెట్టి చర్య లవసరము వివరించుటకు వీలులేదనిరి. కాని ఇకమీదట ఏమి జరిగినను ఆషామాషీగా జరుగదని మాత్రము చెప్పగలమనిరి.

రాయబారములను సంతృప్తికరముగ ముగించుట కేమాత్రము అవకాశమున్నను పాకిస్థానుతో సంప్రతింపులు సాగించుటకు భారతప్రభుత్వము సిద్ధమేనని, కాని ప్రస్తుతము అట్టి అవకాశములు లేవని పండిట్ నెహ్రూ ప్రకటించెను.

ఈ విలేఖరుల గోష్ఠిలో పండిట్ నెహ్రూ కాశ్మీరు, హైదరాబాదు సమస్యల రెండింటిని సమగ్రముగ చర్చించిరి. (హైదరాబాదుకు సంబంధించిన భాగములు విడిగ ప్రకటించబడినది.)

భద్రతామండలి తీర్మానమును భారత ప్రభుత్వము అంగీకరింపదని శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ప్రకటించెను. కాని ఐక్యరాజ్యసమితి కాశ్మీరు కమిషన్‌కు భారతప్రభుత్వము చక్కని వేదికయగునని సూచించెను. ఆ ప్రకటనను, ఈ నిన్న

(2-వ పేజీ చూడుడు)

"యథార్థ సామ్యవాదానికి వికృతరూపమే కమ్యూనిజం"

"మే డే" సభలో బ్రిటిష్‌ప్రధాని అట్లీ నిరసన

ప్లయిమత్, మే 1: "సామ్యవాద సిద్ధాంతాలను ఎంతో సంకుచితపరచి వికృతము చేయగా ఏర్పడిన స్వరూపమే కమ్యూనిజం. యూరపులో కల్లా ఎంతో వెనుకబడి



యున్న ప్రాంతం (రష్యా)లో నెలకొన్నందువలన, ఆ ప్రాంతపు దోషాలన్నిటిని అలవరుచుకొని అది ఎంతో అసంబద్ధమైన వాదంగా పరిణమించినది." అని బ్రిటిష్ ప్రధాని అట్లీ మే దినోత్సవ సందర్భంలో ఇక్కడ జరిగిన లేబర్‌పార్టీ సమావేశంలో మాట్లాడుతూ, కమ్యూనిజాన్ని నిరసించినాడు.

"నా చిన్నతనంలో రష్యా పోలీసు రాజ్యాలలో మొదటిదిగాపుండేది. భయం, అనుమానం, నిరంకుశత్వం అక్కడ తాండ విస్తూ వుండేవి. పత్రికాస్వాతంత్ర్యం, వాక్స్వాతంత్ర్యాలేకాక, స్వతంత్రంగా ఆలోచించుటకుకూడా యక్కడ వీలు ఉండేదికాదు. ప్రస్తుతం యక్కడ పరిపాలకులు మారటం తప్ప, వేరేతేడాఏమీ లేదు. నాగరికతలో పశ్చిమరాజ్యాలు రష్యాకన్నా ఎన్నో శతాబ్దాలు ముందుకు పోయినవి. సంకుచిత దృక్పథానికే కాక, సామ్రాజ్యవాదానికి కూడా రష్యా చెప్పు కోతగి వున్నది. ఆసియాలో యంతటా వ్యాపించియుండుటయే కాక ఇంకా పెరిగిపోవాలని రష్యా చూస్తున్నది. దానికి రష్యా కొత్తపద్ధతులను ఉపయోగిస్తున్నది." యని అట్లీ యన్నాడు.

"బ్రిటిషు లేబర్‌పార్టీలో కొందరు సభ్యుల ప్రవర్తన, దృక్పథాలను చూస్తే వారిని లేబరుసభ్యులనటం కన్నా, కమ్యూనిస్టులనటం ఉత్తమమని తెలుస్తుంది. కమ్యూనిస్టు యభిమాని యయిన ఇటాలియన్ సోషలిస్టు నెన్ని ఎన్నికల్లో గెలుపొందాలని కోరుతూ వారు యతనికి తంతినిచ్చారు. ఈ చర్య బ్రిటిషువిదేశాంగ విధానానికి పూర్తివిరుద్ధమైనది. వారు ఇటలీనికూడా, రుమేనియా, జెకోస్లొవేకియాలవలె కమ్యూనిస్టులవశం చేయాలని ప్రయత్నించారు. వారి నాయకుడు జాన్ ప్లాట్స్‌మిల్స్‌ను పార్టీనుండితొలగించాము. మిగిలిన 21 మందికి తీవ్ర హెచ్చరికలను చేశాము."

విదేశాలలో ఆయుధములు కొంటున్నదని భారతప్రధాని ఫిర్యాదు

ఎప్పటికైనా హైదరాబాదు భారతసమితిలో చేరక తప్పదనే జవహర్లాల్ హెచ్చరిక

"సంస్థానంలోనూ, సరిహద్దులలోనూ తక్షణం శాంతి ఏర్పడకపోతే ప్రభుత్వం జోక్యం చేసుకొనక తప్పదు"

న్యూఢిల్లీ, మే 1: పరరాజ్యముల దురాక్రమణకలాప నిర్వహణమునకు స్థావరమున తయారుకాగల భూభాగములను దేశనాడ నడుమనుగాని, దేశసరిహద్దు లందుగాని భారతప్రభుత్వము సహింపదు. హైదరాబాద్ సంస్థానమునకు, ఇతరసంస్థానమునకు వలెనే,

అనుసరణీయమైన మార్గములు రెండే గలవు, ఒకటి భారతసమితిలో చేరుట రెండవది ఉపబలముగనుండు ఒక విధమైన సంపర్కము. మొదటి మార్గమును అనుసరించిన అది భారత సమితికి లొంగిపోవుటగాక, భాగస్వామ్యమును పొందుట యగును. రెండవమార్గమును అనుసరించిన అందువలన భారతసమితినుండి పొందగల ప్రయోజనములు సంప్రాప్తించవు. వ్యక్తులవలెనే ప్రభుత్వములు కూడ కాలతినిబట్టి వ్యవహరించును. హైదరాబాదు సంస్థానము పరిస్థితుల ప్రాబల్యమునుండి విముక్తి పొందలేదను విషయమై ఎట్టి సందేహములేదు."

అని భారత ప్రధానామాత్యుడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఈ రోజు సాయంత్రము కాశ్మీరు హైదరాబాదు సమస్యలపై ప్రభుత్వవిధానమును పత్రికావిలేఖకులకు వివరించుచు ఉద్ఘాటించెను.

బొంబాయిలో తాను యఖిలభారత కాంగ్రెసుసంఘ సమావేశమునందు హైదరాబాదునుగురించి చేసిన ఉపన్యాసములో "సమితిలోచేరుట లేదా సంగ్రామము" యని యన్నట్లు పత్రికలందు ప్రకటితమైనదని, యది తప్పుమాదోషమని, తాను భారతసమితిలో ప్రవేశమునుగురించిగాని, సంగ్రామమును గురించిగాని మాట్లాడి యుండలేదని పండిట్ నెహ్రూ వల్లడించెను." "హైదరాబాదుపరిస్థితినిబట్టి ఆ సంస్థానము భారతసమితిలో సన్నిహిత సంబంధములు కలిగియుండవలెను. యట్లుగాకున్న సంఘర్షణ తప్పదు" యనిమాత్రమే తాను బొంబాయి ప్రసంగమునందు చెప్పియుంటినని వివరించిరి. "సమితిలో హైదరాబాదు చేరికవిషయమును ప్రస్తావించక పోలేదు. భౌగోళిక స్థానమునుబట్టి, ఆర్థిక, సైనిక, రాజకీయ విషయాలనుబట్టి సంస్థానము భా

(2-వ పేజీ చూడుడు)

రష్యా పాకిస్థాన్ సంబంధాలు

రాయబారుల నియామకమున కేర్పాట్లు

మాస్కో, మే 2: పాకిస్థాన్ రష్యాలు యన్యోన్య రాయబార సంబంధములను ఏర్పరచుకొనుటకు యంగీకరించుకున్నవని రష్యన్ యధికార వార్తాసంస్థ టాస్ నేడు ప్రకటించెను. ఏప్రిల్ 12 వ తేదీన పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ జఫ్రుల్లాఖాన్ న్యూయార్కులో సోవియట్ రష్యా సహాయ విదేశాంగమంత్రి ఆంద్రీ గ్రొమికోను కలుసుకొని, రష్యా పాకిస్థానుల మధ్య రాయబార సంబంధములను నెలకొల్పు విషయమును ఎత్తిరనియు, పాకిస్థాన్ కావించిన ఈ ప్రతిపాదనను రష్యాప్రభుత్వము సమ్మతించినదనియూ, టాస్ సందేశము తెలుపుచున్నది. సర్ జఫ్రుల్లాఖాన్‌కూ ఆంద్రీగ్రోమికోకు ఈ విషయమై నిన్న ఈ దినమ ఉత్తరప్రత్యుత్తరములు నడిచినవి. రష్యా విదేశాంగ మంత్రి మాలటోవ్‌కు సర్ జఫ్రుల్లాఖాన్ పంపిన ఉత్తరంపాఠం ఇదః—"మా ప్రభుత్వమునకును రష్యా ప్రభుత్వమునకు ప్రశక్తమైన విషయములు యనేకము లున్నందున, పరస్పరము రాయబారులను నియమించుకొనుట ఉభయదేశములకు లాభకారిగా నుండగలదని నా ప్రభుత్వము యభిప్రాయపడుచున్నది.

ఈ లేఖకు గ్రోమికో పంపిన ప్రత్యుత్తరం ఇదః—"రష్యాతో రాయబారసంబంధములను నెలకొల్పుకొనగోరుచూ మీరు నా ప్రభుత్వమునకు వ్రాసిన లేఖ యందినది. పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతిపాదనకు రష్యా సమ్మతించినదనియూ, పరస్పరము రాయబారహోదాలలో ప్రతినిధులను నియమించుకొనుటకు రష్యాప్రభుత్వము సిద్ధముగా నున్నదనియూ మీకు ఇందుమూలముగా తెలియబరుచుకొనుచున్నాను."

పార్లమెంటరీ సంఘ నియామకం

బీహారు జమీందారులకు నష్టపరిహార సమస్యపై కాంగ్రెస్ కార్యవర్గం చర్చ

న్యూఢిల్లీ, మే 1: నిన్న ప్రారంభమైన కాంగ్రెసు కార్యవర్గ సమావేశము నేటితో సమాప్తమైనది. జమీందారీ రద్దు బిల్లులో నష్టపరిహార ప్రమాణమువిషయమై బీహారు ప్రభుత్వమునకును, జమీందారులకును వచ్చిన యభిప్రాయ భేదమును కార్యవర్గమువారు పరిశీలించిరి.

బీహారు ప్రభుత్వమువారి జమీందారీ రద్దుబిల్లు ఇప్పుడు శాసనసభలో చర్చలో నున్నది; దిగువ సభవారు దానిని ఇంతకు పూర్వమే ఆమోదించిరి. రాష్ట్ర రెవిన్యూ ఆర్థిక మంత్రులైన కృష్ణవల్లభ సహాయ్ గారును, యనుగ్రహనారాయణ సింహా గారును నష్టపరిహారము విషయమై రాష్ట్ర ప్రభుత్వము యొక్క దృక్పథమును కార్యవర్గమునకు నివేదించిరి; దర్భాంగా మహారాజాగారి నాయకత్వమున వచ్చిన ఒక రాయబార వర్గము జమీందారుల కష్టనిష్ఠురములను కార్యవర్గమునకు విన్నవించినది; ఈ రాయబార వర్గములో జమీందారుల ప్రతినిధులు 12 మంది ఉన్నారు.

పెద్ద జమీందారుల విషయములో నికరాదాయమునకు 3 రెట్లు నష్టపరిహారము ఇవ్వవలెననియూ, చిన్న చిన్న జమీందారుల విషయములో నికరాదాయమునకు 20 రెట్లు నష్టపరిహారము ఇవ్వవలెననియూ బీహారు ప్రభుత్వమువారు ప్రతిపాదించియుండిరి; నష్టపరిహారము నాకీ లెక్కన గా నున్నదని జమీందారుల వాదన.

కాంగ్రెసు కార్యవర్గమువారు బీహారు రాష్ట్రములో జమీందారీ రద్దు సమస్యకు సవ్యమైన పరిష్కార మార్గము ఒకటి సూచించి దేశమంతటికి దీనిని మార్గదర్శక పెట్టవలెనని తెలియుచున్నది.

పాకిస్థానులో కాంగ్రెసు సంస్థను రద్దు చేయవలెనని యఖిల భారత కాంగ్రెసు సంఘము ఇటీవల కావించిన తీర్మానమును పురస్కరించుకొని, పశ్చిమ బెంగాల్

(3-వ పేజీ చూడుడు)

రష్యా నిరోధానికి ఐక్యరాజ్య కూటమి

అమెరికా రిపబ్లికన్‌పక్ష నాయకుని సూచన

ప్రావిడెన్స్ (అమెరికా), మే 1: రష్యా దురాక్రమణ విధానాన్ని నిరోధించడానికి ఐక్యరాజ్య సమితిలోని ఇతరసభ్యులతో అమెరికాచేరి ఒకసంధి చేసుకోవాలనీ, అమెరికాలో కమ్యూనిస్టుపార్టీ నిషేధించాలనీ యునైటెడ్ స్టేట్సు యధ్యక్ష యెన్నికలలో రిపబ్లికనుపార్టీ యభ్యర్థి యయిన హెరాల్డు స్టాసెన్ నేడు ఒక ప్రచార సభలో ఉపన్యసిస్తూ సూచించాడు.

మాస్కో నాయకులు రష్యా సరిహద్దులోని చిన్న చిన్న రాజ్యాలను బెదిరించి గాని మరోవిధంగాగాని తమ యధీనంలోకి తెచ్చుకుని యుద్ధాన్ని ప్రేరేపించగలరనీ, ఇట్టి ప్రమాదాన్ని యరికట్టడానికి యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వం, ఇంగ్లండు, ఫ్రాన్సు, బెల్జియం, నెదర్లండ్సు, లగ్జెంబర్గు వంటి ఇతర రాజ్యాలతో తనబలాన్ని చేర్చి సిద్ధం కావాలనీ, స్టాసెన్ సూచించాడు. ఈ రాజ్యాలన్నీ దేశరక్షణకు ఏర్పాట్లు చేసుకోవాలి. సంయుక్త సైన్యస్థావరాలు స్థాపించాలి.

ఐక్యరాజ్యసమితి స్వంత సైన్యాలను నిర్మించుకోనేవరకూ ప్రపంచంలోని దేశాలన్నీ చేరి దుర్బలస్థానాలను కాపాడాలని సూచించాడు.

జర్మనీ భవిష్యత్తుపై సమాధానం కుదరలేదు

లండన్, మే 1: జర్మనీ పశ్చిమజర్మనీ భవిష్యత్తు గురించి ఆరురాజ్యాల ప్రతినిధులు లండన్‌లో జరుపుచున్న సమాలోచనల వల్ల ఎట్టి సమాధానం కుదరలేదని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ప్రకటించింది.

కళాశాలలలో ఏ భాషద్వారా విద్యాబోధ జరుగవలెనను సమస్య

ఢిల్లీలో భారత విద్యావేత్తల సభ: మౌలానా ఆజాద్ ప్రారంభోపన్యాసం

న్యూఢిల్లీ, మే 1: కళాశాలలలో ఏ భాషద్వారా విద్య గరుపవలెను? ఏ భాషలో పరీక్షలు జరుపవలెను? అను విషయమును పరిశీలించుటకు ఇండియా ప్రభుత్వమువా రిటీవల ఒకసంఘము నేర్పరిచిరి. ఈ సంఘ ప్రథమసమావేశము నేటి మధ్యాహ్నము న్యూఢిల్లీలో ప్రారంభమైనది.

ఇండియా ప్రభుత్వ విద్యాశాఖమంత్రి మౌలానా ఆజాద్ గారు సభను ప్రారంభించుచు ముఖ్యతమమైన ఈవిషయమును సంఘమువారు జాగ్రత్తగా విచారించి, జాతీయాభివృద్ధికిని ఐక్యమునకు దోహదమొసంగు నిర్ణయములు గావింపవలె గాక యని ఆశించిరి. గత జనవరిలో అ. భా. విద్యా

విషయిక సభవారు గావించియుండిన తీర్మాన ఫలితముగా ఈసంఘము నియమించబడెనని చెప్పుచు మౌలానాగారిట్లనిరి:— "ప్రాథమిక పాఠశాలలలోను, ఉన్నత పాఠశాలలలోను మాతృభాషద్వారా విద్యగరపవలెనను విషయమై అన్ని రాష్ట్రములవారు ఏకాభిప్రాయులై యున్నారు. ఇంతవరకు విశ్వవిద్యాలయ విద్య ఆంగ్లములో బోధింపబడుచుండెను. ఆంగ్ల భాషాస్థానమును యిప్పుడు ఒక దేశీయభాష ఆక్రమించవలెనని నేను తలచుచున్నాను. మన విశ్వవిద్యాలయములన్నిటియందును ఒకే జాతీయభాషలో విద్యగరపు విషయమై మనము ఏకీభావమునకు రాగలిగిన యెడల అది ఐక్యమునకు సాధనమగును; ఆంతర్రాష్ట్రీయ వ్యవహారములు జరుపు భాష మనకు ఏర్పడును. అభ్యుదయ కాముకమగు సారస్వత సంపద మిక్కుటముగా కలిగిన భాషలు, విశ్వవిద్యాలయములలో ఆత్యున్నత దశవరకు విద్యాబోధనా సాధనములుగా నుండదగిన భాషలు భారతదేశములో అనేకములున్నవని సభవారు జ్ఞాపకముంచుకొనవలెను. ఈసమస్యను మీరు చాలా జాగ్రత్తగా విచారింపవలెను. రాష్ట్రీయ లేక ప్రాంతీయ భాషల ప్రాముఖ్యమును మీరు గ్రహించవలెను. విశ్వవిద్యాలయములలో ఒకే జాతీయభాషద్వారా విద్యాబోధ గావింపవలెనా? లేక రాష్ట్రీయ భాషలద్వారాను, ప్రాంతీయ భాషలద్వారాను విద్య బోధింపవలెనా? యను విషయమును మీరు నిర్ణయించవలెను. రెండవది, రాష్ట్రీయ భాషలద్వారా విద్యాబోధ గావించు [illegible] విశ్వవిద్యాలయ పాఠ్యక్రమములలో జాతీయభాష స్థానమేమో మీరు నిర్ణయింపవలెను. ఆంగ్లములో విద్యాబోధ గావింపవలెనా లేదా యను విషయమును నిర్ణయించుటకు ఈ సంఘము నియమింపబడియుండలేదు. ఈ సమస్య యిదివరకే యఖిలభారత విద్యా విషయిక సభలో నిర్ణయింపబడినది. 5 సంవత్సరముల కాలములో ఆంగ్ల భాషాస్థానే మరియొక భాషద్వారా విద్యగరపుటకు మనము సిద్ధము కావలెనని ఆసభవారు యభిప్రాయపడిరి. ఆంగ్ల భాషాస్థానమును

(2-వ పేజీ చూడుడు)

కాశ్మీర్ యుద్ధం సాగకతప్పదు

(1-వ పేజీ తరువాయి)

యమును ఎట్లు సమన్వయము చేయుదురు? యని ప్రశ్నింపగ పండిట్ నెహ్రూ ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను:

"కాశ్మీరు కమీషనుకు ఒక ప్రతినిధిని సూచింపవలసినదని భద్రతా మండలి మూడు మాసముల క్రితము భారత ప్రభుత్వమును కోరియుండెను. అప్పుడే భారత ప్రభుత్వము చిత్తు వేకియాను సూచించెను. చిత్తు వేకియాలో మార్పులు జరుగుటకు ఎంతో కాలము క్రితమే ఈ పని జరిగెను. ..."

ఉభయ బెంగాల్ ప్రభుత్వాల మధ్య సహకారం

ఢాకా, మే 1: ఇటీవల కలకత్తాలో ఉభయ అధినివేశ ప్రతినిధుల సమావేశములో నిర్ణయమైన సంధిపత్రము ననుసరించి, ఉభయ బెంగాల్ ప్రభుత్వ కార్యదర్శుల సమాలోచనల ననుసరించి, తూర్పు బెంగాల్ ప్రభుత్వం జిల్లా ప్రధానోద్యోగులకు, స్థానికోద్యోగులకు శాంతి భద్రతల విషయమై ఉత్తరువులు పంపింది. అట్టి ఉత్తరువులనే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కూడా పంపింది.

ఈ ఉత్తరువుల ప్రకారం ఉభయ ...

ఉత్తరపాలస్తీనాపై సిరియాలెబనాన్ సాయుధదళాల దండయాత్ర

"యూదు దౌర్జన్యసంస్థ "హగానా" ప్రకటన

టెల్ ఎవీవ్, మే 1: పాలస్తీనా ఉత్తర ప్రాంతంలో సిరియా, లెబనాన్ల సాయుధ సైన్యాలు సరిహద్దులు దాటివచ్చి యూదు గ్రామాలపై దాడిని ప్రారంభించినవని యూదు దౌర్జన్యవాదుల సంస్థ 'హగానా' ఈ వేళ ప్రకటించింది. ...

యూదులు తయారుచేసిన విధానంలోని యన్ని వివరాలు యరబ్బులకు లభించినవి. వాటిని యరబ్బులు పాలస్తీనా ప్రభుత్వానికి తెలియపరిచారు. బ్రిటిష్ మాండేటు యంతమై, యరబ్ సైన్యాలు ప్రవేశించడానికి ముందుగానే జెరూసలేమును ఆక్రమించ ...

పాలస్తీనా సమస్యపై

...

ఇండియా పాకిస్తాన్ సరిహద్దు పరిస్థితి

...

సైనిక సామగ్రి రవాణా

...

హైదరాబాదు సమరసన్నాహములు

(1-వ పేజీ తరువాయి)

రతదేశ భాగముకాక తప్పదనియు భారత ప్రభుత్వ యభిప్రాయము. ఈ హేతువుల వల్లనే యాలస్యము చేయజాలరు" యని కూడా పండిట్ నెహ్రూ హెచ్చరించెను:

"హైదరాబాదు స్వాతంత్ర్యము యను ప్రస్తావన ఒకటికలదు. స్వాతంత్ర్యమున్నది దేశీయ వ్యవహారములందు, రక్షణ విషయములందు, యుద్ధప్రకటనయందు స్వాతంత్ర్యము ఉండవలెను. ఈ మూడింట హాయి దరాబాదుకు స్వాతంత్ర్యము లేనిపక్షమున ..."

... ఆ ప్రభుత్వమును భారత ప్రభుత్వము హెచ్చరించియుండెను.

రజాకార్లు ఒక ప్రయివేటు సైన్యము. సంస్థానమునందలి యధిక ప్రాంతము వీరి వశమగుచున్నది. కాకున్నను హెచ్చు భాగమును వీరు ప్రజల హింసించుచుండిరి. సంస్థాన ప్రభుత్వము వీరిపట్ల సానుభూతి కలిగి వీరిని ప్రోత్సహించుచుండవలెను. లేనిపక్షమున వీరిని అదుపునందుంచుటకు ప్రభుత్వమునకు శక్తి, సామర్థ్యములు లేకుండిన ఉండవలెను. మరొక సమాధానమున్నది లేదు. ...

... యిచ్చినచో, హైదరాబాదుతో వ్యవహారము జరుపుటలో భారత ప్రభుత్వము వ్యవహరించవలసివచ్చును ...

నిజాం సైనికుల అతిక్రమణ

...

భారత విద్యావేత్తల సభ

(1-వ పేజీ తరువాయి)

...

నిజాం రాజ్యాంగ భవిష్యత్తు

ప్రధాని ప్రతినిధి స్వామీజీని కలుసుకోలేదు

చెన్నపట్నం, మే 2: నిజాం నవాబుగారు ఇటీవల జారీచేసిన ఫర్మానాను పురస్కరించుకొని సంస్థాన కాంగ్రెసు యధ్యక్షుడు స్వామి రామానంద తీర్థ గారితో ప్రాథమిక సంప్రతింపులు జరుపుటకు ప్రధాని మీర్ లాయక్ అలీ ప్రతినిధి ఒకరు గుల్బర్గా వెళ్లిరని లోగడ ప్రకటితమైనది. ఇదంతయు యబద్ధమని, స్వామీజీని ఎవ్వరు కలుసుకొనలేదని సంస్థాన కాంగ్రెసు కేంద్ర కార్యాలయమునకు తెలిసినది. నవాబుగారి ఫర్మానా వెలువడినతర్వాత స్వామీజీ యసలు, బాధ్యతాయుత ప్రభుత్వ సిద్ధాంతమును యంగీకరించుచు యసందిగ్ధముగ ఒక ప్రకటన వెలువడినగాని, ఎవ్వరితోను మాట్లాడ తలచుటలేదని తెలిసినది. ఈ సమాచారము సంస్థాన కాంగ్రెస్ స్థానిక కార్యాలయమువారు తెలిపిరి.

నిజామాబాద్ జైలు సంఘటనలు

జైళ్లమంత్రి ప్రకటనలపై విమర్శ

నిజాం జైళ్లమంత్రి ఏప్రిల్ 29-న హైదరాబాద్ శాసనసభలో నిజామాబాదు జైలు సంఘటనలను గురించి చేసిన ప్రకటన యసంతృప్తికరముగ నున్నదని సంస్థాన కాంగ్రెసు కేంద్ర కార్యాలయ కార్యదర్శి ఒక ప్రకటన చేసిరి. జైలులో 'వందేమాతరం' గీతాలాపనము రోజూ జరుగుచున్నట్లు మంత్రివర్యే ఒప్పుకొనిరని, అట్టి యెడ ఆరోజున సంఘర్షణ ఏల జరిగెనని వారు ప్రశ్నించిరి. నిరాయుధులైన ఖైదీలు దెబ్బలకు గురియయిరన్న విషయము మంత్రిగారు నిర్లక్ష్యము చేసిరని ఖైదీలను దెబ్బలుకొట్టుట జరుగగా దానిని 'గలభా' యని మంత్రిగారనుట ఆశ్చర్యముగ నున్నదని వారనిరి.

హోంమంత్రి ప్రకటనపై విమర్శ

సంస్థాన కాంగ్రెసు లక్ష్యము, కమ్యూనిస్టుల లక్ష్యము ఒకటేనని, కనుక ఉభయులు పరస్పర సహకారముతో పనిచేయవలెనని సంస్థాన కాంగ్రెసు యధ్యక్షుడు స్వామి రామానంద తీర్థగారు ఒక ప్రకటన చేయలేదా యని హైదరాబాద్ శాసన సభలో యిత్తెహాద్ నాయకుడు కాశిం రజ్వీ ప్రశ్నించగా, హోం మంత్రి 'నిజమే'నని జవాబు చెప్పినట్లు వార్తలవల్ల తెలిసినదని, ఇట్లనుటకుగల ఆధారము తెలుపవలసినదని తాము హోంమంత్రిని సవాల్ చేయుచున్నారని సంస్థాన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రాణేశాచార్యగారొక ప్రకటన చేసిరి.

స్వామీజీ యట్టి ప్రకటన యెన్నడు చేయలేదని, కమ్యూనిస్టు లక్ష్యము కాంగ్రెసు లక్ష్యమునకు పూర్తి భిన్నమైనదని వారు ఉద్ఘాటించిరి.

బీదర్ జిల్లాలో న్యాయవాదుల అరెస్టు

హైదరాబాద్, మే 1: బీదర్ జిల్లాలో న్యాయవాదులు వెంకట్రావ్, బందప్ప, నారాయణరావు గార్లు ఏప్రిల్ 30 న హైదరాబాద్ రక్షణ నిబంధనల ననుసరించి ఎరెస్టు చేయబడినట్లు హైదరాబాద్ న్యాయవాదుల యధిక్షేపణ సంఘం కార్యదర్శి ప్రకటించినది.

రెండు చోట్ల ప్రేలుళ్ళు

నేడు తెల్లవారకట్ల యాబీద్ రోడ్డునందలి నిజాం జనరల్ పోస్టాఫీసు వద్ద ఒకటి, ఉస్మాన్ సాగర్ కట్టవద్ద ఒకటి ప్రేలుళ్ళు జరిగినవి. పోస్టాఫీసువద్ద ప్రేలుడు మూలమున గోడ కొంత దెబ్బతిన్నదని. 20 గజముల దూరమునున్న ఒక పీఠదిమ్మ ముక్కలు ముక్కలయిపోయెను. మనుష్యులెవరికి ప్రమాదము జరుగలేదు, ఎవ్వరిని యరెస్టు చేయలేదు.

కల్లుమహాజనులవారి సమ్మె

ప్రభుత్వానికి రోజుకు రూ 10,000/-ల నష్టం

హైదరాబాద్, సికందరాబాద్ నగరములలోని 57 కల్లుదుకాణములు ఏప్రిల్ 21 నుండి మూసివేయబడియున్నవి. ఇందువల్ల ప్రభుత్వమునకు రోజుకు పది వేల రూపాయల ఆదాయము పోవుచున్నది. ఒక ఆబ్కారీ ఇన్‌స్పెక్టరు కంట్రాక్టరును దెబ్బకొట్టి, అట్టి యవమానం చేసెనని, దానికి యాక్షేపణగ కల్లుదుకాణములవారు ఈ సమ్మెకు దిగిరని తెలిసినది. ఆ ఇన్‌స్పెక్టరుపై తను చర్య తీసుకొనవలెనని పై యధికారులకు యర్జీలు పెట్టుకొన్నట్లు కూడ తెలిసినది.

కాంగ్రెసు వార్తల ప్రచురణపై నిర్బంధము

పత్రికల సంపాదకులు, ప్రకాశకులందరును పత్రికలలో ప్రచురించు కాంగ్రెసువార్తలను ముందుగా హోం శాఖ కార్యదర్శికి చూపించి, పిమ్మట ప్రచురించవలెనని నిజాం ప్రభుత్వమునొక ప్రకటన చేసెను.

ఆహార ధాన్యముల రవాణా ఏర్పాట్లు

ఢిల్లీలో రాష్ట్రమంత్రుల సభా నిర్ణయాలు: కేంద్ర ప్రభుత్వ శ్రద్ధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: ఢిల్లీలో రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర ప్రధానుల, ఆహార మంత్రుల సమావేశము రవాణా సౌకర్యముల విషయమునను, వ్యవసాయ ఫల సాయాభివృద్ధికి దోహదముచేయు పరికరముల సప్లయిచేయు విషయమునను, ధాన్యమును తిగిన విధమున భద్రముచేయు విషయమునను భారత ప్రభుత్వమునకు యనేక ప్రధానమైన సిఫార్సులు చేసినట్లు తెలియుచున్నది. ఈ సూచనలన్నిటిని గురించి కేంద్ర ప్రభుత్వము శ్రద్ధగ ఆలోచించుచున్నది. వీటిని ఆచరణలో పెట్టుటకు యవసరమైన మార్గములను ప్రభుత్వము యనుసరింప బోవుచున్నదనికూడ తెలియుచున్నది.

లోటు ప్రాంతములకు ఆహార ధాన్యములను సక్రమముగ యందజేయుటలో రవాణా సౌకర్యముల సమస్య తీవ్ర ప్రతిబంధకముగ పరిణమించినది. వివిధ ప్రాంతములకు సప్లయి కావలసిన ఆహార ధాన్యములను రెండు ముఖ్య తరగతులుగ విభజించుట యవసరమని మంత్రుల సభ సలహానిచ్చినది. గోధుమలు, బియ్యం, జొన్నలు, బార్లీ, శనగలు మొదలైన వాటికి రవాణా విషయమున తొలిస్థాన మిచ్చుటవసరమనీ, చక్కెర, బెల్లం, ఉప్పు, మిగతా పప్పు ధాన్యాలకు రెండవస్థాన మివ్వవలెనని మంత్రుల సభ సూచించెను.

ఒక రాష్ట్రమునగాని, సంస్థానమునగాని మొదటితరగతి ధాన్యములను రవాణా చేసుకొనవలసి వచ్చినప్పుడు, యధికారము ఆ రాష్ట్రమునకే లేదా, ఆ సంస్థానమునకే వుండగలదు; ఒక సంస్థానమునుండి మరొక సంస్థానమునకుగాని ఒక రాష్ట్రమునుండి మరొక రాష్ట్రమునకు గాని రవాణాచేయవలసి వచ్చినప్పుడు ఆ బాధ్యత కేంద్రప్రభుత్వమునకు వుండును. రెండవతరగతి సామగ్రి యంతటినీ వ్యాపార ఖాతాలో నడుపవలెను. మిగులు ధాన్యములను రవాణాచేయవలసినప్పుడు, ఆయాప్రాంతముల యధికార్లతో సంప్రతించి కేంద్రప్రభుత్వ వ్యవసాయశాఖ ఎంత మిగులువున్నదీ తెలుసుకొని, ఒక కార్యక్రమము ననుసరించి కేంద్రరవాణాబోర్డువారి యనుమతితో శీఘ్రముగ రవాణా ఏర్పాట్లను చేయగలరు. రాష్ట్రములు, సంస్థానములుగూడా ఒక ప్రత్యేక ఉద్యోగిద్వారా పరస్పర సహాయ సహకారములను ఏర్పాటుచేసుకొని రైల్వే యధికారులతో యత్యంత సన్నిహితముగ పనిచేయవలెనను మరొక సూచన సైతము చేయబడెను.

వ్యవసాయోత్పత్తిని యధికముచేయుటకు ఇనుము, ఉక్కు పరికరముల కోటాలను సాధ్యమైనంత ఎక్కువచేయుట యవసరమని మంత్రులు నిర్ణయించిరి.

ప్రతిరాష్ట్రమునందును, సంస్థానమునందును పరికరముల సప్లయి సంఘములను స్థాపించి, ఆయా రాష్ట్ర సంస్థానములలో వ్యవసాయాభివృద్ధికి కావలసిన ఇనుము, ఉక్కు, సిమెంటు మొదలైన యవసరములను తీర్చుకొనవలెను. ముక్కు ఇనుము సప్లయికూడా యధికముచేయవలెను. దేశములో పెట్రోలు లభించుతీ లేనందున డీజిల్ నూనెను, ఫర్నేస్ ఆయిల్‌ను జాగ్రత్తగను, మితముగను ఉపయోగించవలెను.

ఈ వ్యవసాయ సంవత్సరము జూనులో ప్రారంభమగునాటికి విదేశములనుండి తగినంతగా రసాయనికఎరువులు సప్లయి కాగలవని ఆశించుచున్నారు. ఏ విధమైన లాభములను కోరకుండ తగినంతగా ధాన్యమును సప్లయి చేయుటకుకూడా ఒక పథకము నిర్ణయించబడినది. (యు. ప్రె.)

చీనాలో 60 వేల కమ్యూనిస్టుల నాశనం

షాంఘై, మే 1: పశ్చిమ షెన్సీలోని కీన్యాంగ్‌లో చీనా ప్రభుత్వ సైన్య వ్యూహంలో చిక్కుపడిన 60 వేల కమ్యూనిస్టులను నాశనం చేసి యుద్ధం పూర్తికావస్తున్నదని చీనా ప్రభుత్వం నేడు ప్రకటిస్తున్నది. సియానాన్‌కు 90 మైళ్ళ దూరంలో వున్న ఈ ప్రాంతం అంతా చీనా ప్రభుత్వ సైన్యాల వశమైందనీ, లిన్యూ పట్టణంకూడా వారి వశమైందనీ, యనేకమంది కమ్యూనిస్టులను, పెద్ద కమ్యూనిస్టు నాయకులను పట్టినారనీ కూడా ఈ ప్రకటన తెలుపుచున్నది.

హీపియాన్, షాన్సీ ప్రాంతాలలో పరిస్థితి యనిశ్చితంగా వున్నప్పటికీ, సింకియాన్, కుథువాలనే పట్టణాల మధ్య 20 వేలకుపైగా వున్న కమ్యూనిస్టులను ప్రభుత్వసైన్యాలు చుట్టు ముట్టినట్లు తెలుస్తున్నది.

యుద్ధాన్ని ఈ సంవత్సరాంతానికి ముగించగలమని ఇక ప్రభుత్వ సైన్యాలు యాశిస్తున్నాయి. కమ్యూనిస్టులు యనేకచోట్ల ప్రభుత్వ సైన్యాలు తిరుగ గొట్టినవి.

భూస్వామ్య పరివర్తన: ప్రభుత్వ సంస్కరణలు

రెవిన్యూమంత్రి వెంకట్రావుగారి రేడియో ప్రసంగం

చెన్నపురి, మే 2: భూస్వామ్యంలో పరివర్తన, ప్రభుత్వ సంస్కరణలగురించి రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నిన్నరాత్రి రేడియోలో ప్రసంగించుచూ భూమి, వ్యవసాయాలతో సంబంధించినవారి మధ్య వ్యవహారాలను సంస్కరించి వ్యవసాయం వృద్ధియగునట్లు పల్లెప్రాంతాలలో శాంతియుతమైన యహింసాత్మకమైన విప్లవం సాధించడమే ప్రభుత్వోద్దేశమని చెప్పిరి.

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నియమించిన వ్యవసాయిక సంస్కరణ సంఘం నివేదిక జూలైలో సమర్పించబడిలోగా రాష్ట్రాలన్నీ తమ తమ సంస్కరణ విధానాలను సిద్ధంచేసుకోవలసిన యవసరం వుందని వెంకట్రావుగారు చెప్పిరి.

వ్యవసాయ విధానంలో మార్పువచ్చినగాని ఉత్పత్తి వృద్ధికాదు. రైతుల బాధ ద్రవ్యం తొలగదు. చెన్నరాష్ట్రంలో బీడుగా పడివుండి సాగుకు పనికివచ్చు భూమి 21347625 ఎకరాలుండి, దీనిని హరిజనులకు ఇవ్వవలెనని మద్రాసు ప్రభుత్వం నిశ్చయించింది. సహకార పద్ధతులపై వ్యవసాయం చేయించడానికి ప్రయోగాలు చేయడానికి కూడా ప్రభుత్వం తలపెట్టింది.

భూస్వామ్యంగురించి మాట్లాడుతూ వారసత్వ విధానం లోప భూయిష్టమైనదని చెప్పిరి. భూమి పంపక విధానం కూడదు.

దేశంలో రైత్వారీ పట్టాలు గలవారిలో నూరింట 40 మంది ఇతరులచే భూమి సాగుచేయించుచున్నారు. దున్నేవారికే భూమి చెందవలెనని కొందరు కోరుతున్నారు.

కర్షకులకు భూమిపై యన్ని హక్కులూ ఇవ్వలేకపోయినా, యజమానివల్ల వెళ్ళగొట్టబడకుండా శాసనం చేయవలసియున్నది. కౌలు కాలాన్ని ప్రభుత్వమే నిర్ణయించి శిస్తులనుకూడా న్యాయంగా నిర్ణయించుట మంచిదని మద్రాసు ప్రభుత్వం ఆలోచిస్తున్నది. త్వరలో ఈ నియమాలుగల శాసనం ఒకటి ప్రవేశపెట్టబడనుంది.

రాష్ట్రంలో జమీందారీలను రద్దుచేసి ఒకే శిస్తువిధానాన్ని ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం యత్నిస్తున్నది. ప్రస్తుత రెవిన్యూవిధానాన్ని క్రోడీకరించి సంస్కరించవలసియున్నది. భూమిపై ఆదాయాన్ని బట్టి పన్ను విధించే విధానం యమలు కావలసియున్నది.

ఏతే ఈ పరివర్తనను శాంతియుతముగా తేవలెనని ప్రభుత్వం కృషిచేస్తున్నది. పల్లెప్రాంతంలో శాంతియుతంగా యహింసాత్మకమయిన విప్లవం తెచ్చి భూమి సాగు విధానాన్ని వృద్ధిపరచవలెనని యాశిస్తున్నది.

మన దేశంలో రైతుల్లో నూరింట 51 మందికి రెండెకరాలకు తక్కువ భూమి ఉన్నది. ఒక్కొక్క రైతుకు ఉండవలసిన భూమికి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించడం యవసరమేమో కూడా విచారించవలసి యున్నది. బలవంతంగా రైతాంగ భూము పాసులలో కొత్త పద్ధతుల్ని ప్రవేశపెట్టవలసిన యావసరం ఉండవచ్చును. దేశంలోని ఆర్థిక వ్యవస్థను మార్చుటకు యన్నించినచో ఇది సులభంగానే సాధ్యపడవచ్చును. రైతులస్థితి బాగుపడితేనే దేశ సంపద వృద్ధి కాగలదని చెప్పుచూ వెంకట్రావుగారు ఉపన్యాసం ముగించిరి.

రష్యాతో సంబంధాల తెంచుకోవలెనట

ట్రూమన్‌కు సన్నిహితులసలహాలు

లండన్, మే 1: యట్లాంటిక్ సాగరంలో రష్యాతో యమెరికా రాజకీయ సంబంధాలను తెగతెంపులు చేయవలసినదని ట్రూమన్‌కు యతి సన్నిహితులైన సలహాదారులు సూచిస్తున్నారని "డెయిలీ మిర్రర్" పత్రిక న్యూయార్కు విలేఖరుడు వ్రాస్తున్నాడు. యమెరికా సంయుక్త రాష్ట్రాల, రష్యా సంబంధాలు ఈ సమయానికి యపాయకరమైన పరిస్థితి వచ్చెనని ఇతడు వ్రాశాడు. యమెరికా సంయుక్త రాష్ట్రాల యధ్యక్ష ఎన్నికలు కూడా యక్టోబరునాటికి దగ్గరగా ఒకమాసం ఉంటాయి. రష్యాతో రాజకీయసంబంధాలు తెగతెంపులు ట్రూమన్ ఎన్నికలలో విజయం పొందడానికి సహాయపడవచ్చును. పశ్చిమ యూరోపుకు యమెరికా యిచ్చిన విధానంపై ఆనుభూతియును కాంగ్రెసు ఆమోదాన్ని పొందితే రష్యా సంబంధాలలో తీవ్రత కలుగవచ్చును.—రాయిటర్

న్యూఢిల్లీ, మే 1: ఆసియాఖండంలోని వివిధ ప్రభుత్వాల ప్రాతినిధ్య పూర్వక సదస్సు ఒకటి కాండీలో (సింహళంలో) 1948 వ సంవత్సరం ఆగస్టు నెలలో జరుగనుంది. కార్మికుల సమస్యలను గురించి ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది.

ప్రపంచమంతటా 'మే డే' ఉత్సవాలు

లండన్, మే 1: ఈ వేళ ప్రపంచమంతటా కార్మికులు, సామ్యవాదులు మే దినోత్సవాలను యత్యంత వైభవంగా జరిపారు. వివిధ ప్రాంతాల్లోనూ జరిగిన ఉత్సవాలను గురించి రాయిటర్ విలేఖరులు ఈ క్రింది రీతిగా తెలియజేస్తున్నారు.

రష్యా

ఈ వేళ మాస్కో ఎర్రచౌకులో లెనిన్ సమాధిమీద సోవియట్ నాయకుడు స్టాలిన్ నిలబడి సోవియట్ సైన్యపు మే దినోత్సవ విన్యాసాలను తిలకించాడు. టాంకులు, పెద్ద పెద్ద సైన్యాలు, జెట్ విమానాలు విన్యాసాలు జరిపినవి. సోవియట్ యుద్ధమంత్రి మార్షల్ నికొలాయ్ బుల్గనిన్ సైనిక ప్రణామాన్ని యందుకొన్నాడు. జెట్ విమానదళాన్ని మార్షల్ స్టాలిన్‌కుమారుడు మేజర్ జనరల్ వాసిలీ స్టాలిన్ నడిపించాడు. ఈ జెట్ విమానాలు శబ్దవేగంకంటె యెక్కువ వేగంగా (గంటకు 1100 మైళ్ళు) పోయినవని రేడియో వ్యాఖ్యాతలు తెలియజేశారు.

సైనికులతో 30 వేలమంది ఆటగాళ్లు (చదరంగపు నిపుణులతోసహా) విద్యార్థులు పౌరులు, కార్మికులు యందరూ, సోవియట్ పునర్నిర్మాణాన్ని కోరుతున్న పతాకాలనుధరించి నడిచారు. యందులో ఉన్న పతాకాలమీద యమెరికా ఆటంబాంబులనూ, కొరియన్ పట్టుకొని వున్నట్లు చిత్రించబడినది. మార్షల్ బుల్గనిన్ మాట్లాడుతూ రష్యా శాంతినే యాశిస్తున్నదన్నాడు.

ఉత్సవాలను తిలకించిన విదేశ ప్రముఖుల్లో భారతదేశ రాయబారి విజయలక్ష్మీపండిట్, ఆమె కుమార్తె లిరువురు వున్నారు.

జర్మనీ

ఈవేళ బెర్లిన్‌లోని రష్యన్ ప్రాంతంలో లక్షమందీ, బ్రిటిష్ ప్రాంతంలో లక్షమందీ సమావేశమయినారు. సోవియట్ ప్రాంతంలో సమావేశమయినవారు, జర్మనీని చీల్చివేయాలని ప్రయత్నిస్తున్న పశ్చిమప్రాంతాలవారి ఎత్తులను ప్రతిఘటించమని హెచ్చరించారు. రష్యన్ సేనానిసోకాలోవిస్కీ, జర్మన్ ప్రజాస్వామ్య పరిషత్తు నాయకులు వాల్టర్ ఉల్బ్రిక్ట్ మొదలైనవారు, అధ్యక్షులను తిరిగి వారి స్వాధీనం చేస్తామని ప్రకటించాడు.

ట్రీస్టే

ఈవేళ ఆక్కడ కమ్యూనిస్టులూ, జాతీయవాదులూ పోటీ ప్రదర్శనాలను జరిపారు. యందులో కమ్యూనిస్టుల ప్రదర్శనం మహా వైభవంగా నడిచింది. జర్మన్ ప్రతిఘటనోద్యమ వీరులూ, మొదలైనవారు యసంఖ్యాకంగా పాల్గొన్నారు. కమ్యూనిస్టు వ్యతిరేకులు 20 వేలమంది ప్రదర్శన జరిపారు. రేవుద్వారం, ఎర్రచోకపట్టి భరించి సంయుక్త సేనా శక్తిని మూకనాట్యం చేశారు. పోలీసులు చాలాచోట్ల యరెస్టు చేశారు. కమ్యూనిస్టులు టీటో మీద ప్రచారాన్ని మానిపించి సుమారు 200 మంది సంఘ కమ్యూనిస్టు కార్యాలయం మీద దాడిచేశారు.

ఇటలీ

ఈవేళ ప్రపంచ కార్మికసంఘం ఆధ్వర్యాన మే దినోత్సవాలు జరిగినవి. 25 వేలమంది ప్రజలకుపైగా పీపుల్స్ స్క్వేర్‌లో సమావేశమై యమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, రష్యాల ప్రతినిధుల ప్రసంగాలను విన్నారు. యందరికన్నా యత్యధికమైన స్వాగతాన్ని ప్రజలు రష్యన్ ప్రతినిధికి ఇచ్చారు. నేపుల్స్‌లో నియో-ఫాసిస్టు ఉద్యమ కార్యాలయంపై కమ్యూనిస్టులు దాడిచేశారు.

తూర్పు యూరపు

గ్రీసు గొరిల్లా నాయకుడు జనరల్ మార్కోస్ ప్రజాప్రభుత్వానికి విజయం తప్పదని ఉద్ఘాటిస్తూ తన రేడియోలో ప్రసంగించాడు. యుగోస్లావు రాజధాని బెల్‌గ్రేడ్‌లో మూడు గంటలసేపు జరిగిన బ్రహ్మాండమయిన ప్రదర్శనాన్ని మార్షల్ టిటో మొదలయినవారు సందర్శించారు. రుమేనియా రాజధాని బుఖారెస్టులో 40 వేలమంది సైనికులు, 20 వేలమంది కార్మికులు ఇంకా యనేకమంది ఉద్యోగులు, రైతులు మే దినోత్సవాలను జరిపారు. హంగరీ రాజధాని బుడాపెస్టులో కొన్ని లక్షలమంది ప్రజలు కేదులలకూ ఊరో 6½ గంటలు ప్రదర్శనలు జరిపారు. ట్రూమన్, బెవిన్, చర్చిల్‌లను నిందిస్తూ నినాదాలు చేయబడినవి. పోలండ్ రాజధాని వార్సాలో ప్రజలు మార్షల్ పథకాన్ని, పశ్చిమ రాజ్యాల నాయకులను నిందిస్తూ ప్రదర్శనలు జరిపినట్లు, ఆరోజ్యాల రాయబారి కార్యాలయాలవద్దను పోలీసు ఏర్పాటు చేయవలసి వచ్చినది.

జపాన్

టోక్యోలో 5 లక్షలమంది ప్రజలు చక్రవర్తి భవనంవద్ద సమావేశమై కార్మిక నాయకుల ప్రసంగాలను విన్నారు. వారు 'ధనికవాదం నశించాలి' యన్న పతాకాలను తీసుకొని వచ్చారు.

చైనా

నయాంఘాయ్ జథాని బ్రాంగ్ క్లాక్‌లో కొత్తగా కార్మిక సంఘం ఏర్పాటయినది. నంగాస్‌లో మే డే శాంతియుతంగా గడచిపోయినది. ప్రధాని థాకిన్‌నూ ఒక కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ, కార్మికులు ఏకంగానిలచి చట్టబద్ధంగా సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలని హెచ్చరించాడు.

లంక

కొలంబోలో 6 ప్రదర్శనలు, మూడు సమావేశాలూ జరిగినవి. కమ్యూనిస్టు, బోల్షివిక్-లెనినిస్టు పక్షాలుకలిసి ఒక సమావేశాన్ని, లంక సమసమాజ్ పార్టీవారొక సమావేశాన్నీ, సిలన్ లేబర్ పార్టీవారొక సమావేశాన్నీ జరిపారు.

చైనా

చైనాలోని కార్మికులంతా ఏకంగా నిలబడి యభివృద్ధి పొందాలని జాతీయ కార్మిక సంఘం నాన్కింగ్ కార్యాలయం ప్రకటించింది. షాంఘైలో జరిగిన కార్మిక సమావేశంలో ఉన్నత ప్రభుత్వోద్యోగులుకూడా పాల్గొన్నారు.

బ్రిటన్

ప్లిమత్‌లో లేబర్ పార్టీ సమావేశం జరిగె ఆట్లీ ప్రసంగించాడు. లండన్ హైడ్ పార్కులో జరిగిన సమావేశానికి కార్మిక సంఘ సభ్యులు వేలకొలదిగా ఊరేగింపులతో బాజాలతో, నడిచివచ్చారు. ప్రధాని ఆట్లీ, గనుల కార్మికసంఘ కార్యదర్శి, కమ్యూనిస్టు నాయకుడూ ఐన ఆర్థర్ హార్నర్ మొదలైనవారు మాట్లాడారు.

బ్రిస్టల్ సమావేశంలో సర్ స్టాఫర్డ్ క్రిప్స్ మాట్లాడాడు.

భారతదేశం

న్యూఢిల్లీ

న్యూఢిల్లీ, మే 1: "జాతీయ ప్రభుత్వం ఏర్పాటైనప్పటికీ, యనాగరికంగాపోతున్న కార్మికుల కోరికలు యసంతృప్తికరంగా వుంటున్నవి. కాంగ్రెసు గత 30 సంవత్సరాలుగా ప్రజలకు చేసిన వాగ్దానాలు నేటికీ నెరవేర్చలేదు. ధనికవర్గాలకు యనుకూలంగా నడుస్తున్న ప్రభుత్వ యంత్రానికి మేము బానిసలుగా వుండము. పీడిత ప్రజలకు సేవచేయటానికై ఆ ప్రభుత్వ యంత్రాన్ని కోరే హక్కు మాకు ఉన్నది." యని శ్రీమతి యరుణా యసఫ్‌ఆలీ మే దినోత్సవ సందర్భంలో ఏర్పాటయిన ఒక సమావేశంలో హెచ్చరించింది.

మే 1 వ తేదీన మొదటిసారిగా కార్మికులు సమ్మెచేసి తమ హక్కును నిలబెట్టుకున్నారు. చికాగో కార్మికులు తమ హక్కును నిలబెట్టుటకు సేందపు ప్రభుత్వపు బుషాలలను ఎదుర్కొన్న ఈదినం ప్రపంచ కార్మికులందరికీ స్మరణీయమైనది, యని ఆమె యన్నది.

బెంగాల్

కలకత్తా, మే 1: ఈవేళ కలకత్తా కార్మికులు బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరిపారు. బెంగాల్ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకుడు మృణాల్ కాంతి బోస్ ఒక సమావేశానికి యధ్యక్షత వహించాడు.

"జాతీయ ప్రభుత్వం ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని కార్మికులను, కర్షకులను యణచివేస్తున్నది. దేశంలోని కార్మిక కర్షకులంతా ఏకమై సోషలిస్టు సమాజాన్ని స్థాపించాలి" యని తీర్మానించారు. కమ్యూనిస్టు పార్టీని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిషేధించిన సందర్భాన్ని నిరసిస్తూ, యరెస్టయిన ఇద్దరు కమ్యూనిస్టు ఎం.ఎల్.ఏ. లను విడుదల చేయాలనికోరిరి.

బొంబాయి

బొంబాయి, మే 1: "కార్మికోద్యమాన్ని యణచివేస్తున్నందుకూ, కార్మిక నాయకులను విచారణ లేకుండా జైళ్ళలో నిర్బంధిస్తున్నందుకూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలను ఖండిస్తున్నాము." యని మే దినోత్సవ సందర్భంలో ఈ వేళ బొంబాయిలో జరిగిన కార్మిక మహాసభ తీర్మానించినది. యఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ఎస్. ఎ. డాంగే యధ్యక్షత వహించాడు. సభలో 10 వేలకు పైగా కార్మికులు పాల్గొన్నారు.

ఎస్. ఎం. జోషి ప్రభుత్వాన్ని ఈ క్రిందివిధంగా విమర్శించాడు.

"కేంద్రప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వాలు, ట్రేడ్ యూనియన్ నాయకులను, కార్మికులను ఎరెస్టుచేసి, విచారణ లేకుండా నిర్బంధంలో వుంచినవి. పారిశ్రామిక శాంతి కావాలని ఒక వైపున కోరుతూ, ఏకపక్ష విధానమెత్తి ప్రభుత్వం కార్మిక నాయకులను నిర్బంధిస్తున్నది. ప్రభుత్వం కంట్రోళ్ళను తొలగించుచున్నది. కార్మికులకు ప్రధానంగా కావలసిన వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. ప్రభుత్వం కార్మికులకు ఉచితమైన కనీస వేతనాలను నిర్ణయించాలి."

మదరాసులో

మదరాసులో మే దినోత్సవం కార్మికులు యతి శాంతంగా జరిపారు. నగరంలోని కొనాటకు పాలన కమిషనరు యనుమతి యివ్వడు గాని, ఊరేగింపులు నిషేధించారు. సోషలిస్టులు పతాకాలుపండి బెజవాడనుంచి చేసిరి.

పార్లమెంటరీ సంఘ నియామకం

(1-వ పేజీ తరువాయి)

బీహారు, ఒరిస్సా, పంజాబులలోను, పనిచేయుచున్న పాత కాంగ్రెసు కమిటీలను పునర్నిర్మించవలసియున్నదికూడా కార్యవర్గమునందు చర్చలు జరిపిరి.

కార్యవర్గము నేటి సమావేశమందు ఒక క్రొత్త పార్లమెంటరీ కమిటీని నియమించింది. కమిటీ యధ్యక్షులు: డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, సభ్యులు: సర్దార్ వల్లభాయి పటేలు; మౌలానా ఆజాద్; శంకర్ రావ్ దేవ్; డాక్టర్ పట్టాభి సీతారామయ్య; డాక్టర్ పి. సి. ఘోష్.

పశ్చిమ బెంగాలు ప్రభుత్వములో ఏర్పడిన విషమస్థితిని గురించి ప్రశ్నించగా, ఏ రాష్ట్రమునకుగూడ మంత్రివర్గ వ్యవహారముల మీదనూ కార్యవర్గమును చర్చలు జరపియుండలేదనియు, ఏ రాష్ట్రమునకును ఆంతరంగిక వ్యవహారములలోనూ తమకు జోక్యము కల్పించుకొను ఉద్దేశ్యము లేదనియూ, రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ గారు ప్రత్యుత్తరమొసంగిరి. హైదరాబాదు కాశ్మీర్ సమస్యలమీదకూడ కార్యవర్గము చర్చలు జరపియుండలేదని యధ్యక్షులు వెల్లడించిరి.

ప. బెంగాల్ మంత్రివర్గ పునర్నిర్మాణ సమస్య

జిల్లా కాంగ్రెస్‌కమిటీల కార్యదర్శుల ప్రాతికూల్యం

కలకత్తా, మే 1: ప. బెంగాల్‌నందలి తొమ్మిదిజిల్లా కాంగ్రెసు కమిటీల కార్యదర్శులొక ప్రకటన గావించుచు, ప్రస్తుత ప. బంగ మంత్రివర్గ పునర్నిర్మాణమునకు ప్రాతికూల్యము వెల్లడించుచున్నారు. మంత్రివర్గమును పునర్నిర్మించు ప్రయత్నమును మానవలెనని, బెంగాలు కాంగ్రెసులో చీలికలు కలిగించరాదని వారు డాక్టర్ పి. సి. ఘోష్, శ్రీ సురేశ్ బెనర్జీ గార్లకు విజ్ఞప్తి గావించుచున్నారు. ప. బెంగాలులో ఇంతవరకు మంత్రివర్గమును పడగొట్టుటవల్ల ప. బెంగాలులో కాంగ్రెసు ప్రతిష్ఠకు, నాయకత్వమునకు కీర్తికి భంగము కలిగెనని వారు చెప్పుచు, ఉద్యోగములకు ప్రాకులాడువారు కొందరు ఈ విధముగా మంత్రివర్గమును పడగొట్టుటకు లేవ యత్నించుచున్నారు. కాంగ్రెసువాదులందరు ప్రస్తుత మంత్రివర్గమునకు యండగా నుండవలెనని కోరుచున్నారు. దేశము యత్యంత విషమస్థితిలోనున్న సమయమున, మనము యనేకసమస్యల నెదుర్కొనవలసి యున్న సమయమున కాంగ్రెసువాదులు ఉద్యోగములకై ప్రాకులాడుట యనర్థమని చెప్పుచు కాంగ్రెస్ వాదులందరు తమ భేదములను చంపుకొని సమరస భావమున పని చేయవలెనని కోరుచున్నారు. (అ. ప్రె.)

గ్రీసులో సైనికశాసనం అమలు

బాంబుదెబ్బతగిలిన మంత్రిమరణం

ఏథెన్సు, మే 1: గ్రీసు న్యాయశాఖా మంత్రి లాడాస్‌పై ఈవేళ బాంబు విసరబడినది. అతడు మరణించినట్లు తెలియుచున్నది. అతనిపై బాంబువిసరిన యువకుడు యుద్ధసమయంలో జర్మన్లను ప్రతిఘటించిన గ్రీసు కమ్యూనిస్టుదళానికి చెందినవాడని తెలుస్తున్నది. బాంబు పేలటంలో అతనుకూడా గాయపడి స్పృహతప్పి పడిపోయినాడు. ఆస్పత్రిలో తెలివిరాగా, నిన్ను పంపినది కమ్యూనిస్టులేనా అని ప్రశ్నించగా అతడు తలనూపినాడట.

ప్రభుత్వం ఏథెన్సు జిల్లాలోనూ, క్రీట్, పెలొపొన్నెసస్ మొదలైన ద్వీపాలలోనూ మార్షల్‌లా అమలుపరచి కమ్యూనిస్టులపై తీవ్ర చర్యలు తీసుకుంటామని ప్రకటించింది.

బాంబువిసరిన యువకుడు సైమాన్ అని దుస్తులను ధరించియున్నాడు. యందుచేత దీనికి తోడ్పడివాన్ని యనుమానంతో పోలీసులు గ్రీకుసైనిక దళానికి చెందిన ఒక సార్జెంటునుకూడా యరెస్టుచేశారు. లాడాస్, 1944 విప్లవాన్ని సాగిస్తున్నవారిని పట్టుకొని ప్రతిఘటనోద్యమ వీరులను చంపించాలని కమ్యూనిస్టులు నిందిస్తున్నారు. కమ్యూనిస్టులే యరెస్టయినవారిని 12 మందిని ఉరితీయాలని లాడాస్ నిర్ణయించాడు.

బ్రిటిష్ విమానాధ్వంసానికి నష్టపరిహారం

లండన్, మే 1: బెర్లిన్ విమానాశ్రయం వద్ద సోవియట్ ఫైటర్ విమానంతో ఢీకొని ధ్వంసమైన బ్రిటిష్ విమానమునకు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారికి నష్టపరిహారం చెల్లించవలెనని మాస్కోలోని బ్రిటిష్ రాయబారి సర్ మారిస్ పీటర్సన్ ఒక లేఖను సోవియట్ విదేశాంగ మంత్రి మొలటోవ్‌కు యందజేసినట్లు నేడు ఒక బ్రిటిష్ ప్రభుత్వోద్యోగి తక్కువ ప్రకటించాడు.

బస్సు పనివారల జీతభత్యములు

ట్రిబ్యునల్ తీర్పుకు సమ్మతి

చెన్నపట్నం, మే 2: డిసెంబర్ 1947 లో, మోటారు రవాణా కార్మికులకు యజమానులకు మధ్య సంభవించుచున్న వివాదములపై విచారణజరిపి తీర్పు నిచ్చుటకై ప్రభుత్వమువారొక విచారణ సంఘమును నియమించిరి. ఆ సంఘమునకు రిటైర్డు డిస్ట్రిక్టు జడ్జి యం. వరదరాజులుగారు కూడా ఉండిరి. ఈ సంఘపు తీర్పును ప్రభుత్వమువారంగీకరించుచూ, ఈ తీర్పు ప్రకారము యజమానులు [illegible] 1 మే 1948 నాటినుండి ఒక సంవత్సరమునకు బద్ధులై యుండవలెనని ఉత్తరువు చేసిరి. తీర్పు ఈ క్రిందివిధముగా నున్నది:—డ్రైవర్లు రెండు తరగతులుగా విభజించబడిరి. ఒకటి రూ 40—2—50. రెండవతరగతి రూ 50—2—60—1/2—75. పట్టణములలోని డ్రైవర్లకు నెలకు రూ. 49 తో ప్రారంభమగును. పాత యనుభవమును బట్టి ఇంక్రిమెంట్లు నివ్వవలెను. కండక్టర్లకు, ఇన్‌స్పెక్టర్లకు జీతములుకూడా రెండు తరగతులు. ఒకటి రూ. 35—2—55. రెండు రూ. 30—2—40—2—50. పట్టణములలోని కార్మికులకు రూ 1—4—0 నుండి రూ. 2—4—0 వరకు దినభత్యమును ఇవ్వవలెను. పల్లెపట్టులందున్నవారికి దినభత్యము 12 యణాలు; క్లీనర్లకు దినమునకు 14 యణాలుగాని, 1—8—0 గాని ఇవ్వవలెను. లేక నెలకు రూ. 22—2—0 నుండి రూ. 39 వరకు ఇచ్చి, రైలుమీద వెళ్లినప్పుడు దినమునకు 12 యణాల భత్యము నివ్వవలెను. నిపుణులైన కార్మికులకు పట్నములలో రూ. 64 పల్లెలందు రూ. 59. యనుభవములేని కార్మికులకు పట్నములలో రూ. 47 పల్లెలందు రూ. 42 ఇవ్వవలెను. లాడిలలో పనిచేయువారికి, రెండు ప్రదేశములలోనికి పోవువారికి, అవసరపు భత్యములు నివ్వవలెను. జీవనవ్యయసూచిక మద్రాసులో 250 ఉన్నంతకాలము, పట్నముల లోని కార్మికులకు రూ. 25 చొప్పున, పల్లెలలో రూ. 20 చొప్పున కరువు భత్యముగా నివ్వవలెను. పట్నములలో నుండి రూ. 50 కి మించిన జీతము పుచ్చుకొనుచున్న కార్మికులకు, మద్రాసులో రూ. 7 ఇతర పట్నములలో రూ. 5 ఇంటి అద్దెక్రింద ఇవ్వవలెను. (డ్రై) వర్ల వద్దనుంచి ధరావతు యనవసరము. కండక్టర్లవద్దనుండి రూ 50 మించని ధరావతును మాత్రము తీసికొనవచ్చును. పనిచేయవలసిన కాలపరిమితి 8 గం. యధికముగా పనిచేసినచో, మొదటి 3 గం ముల వరకు 1¼ రెట్లు ఎక్కువ భత్యము. ఇంకనూ ఎక్కువసేపు పని చేసినచో ఆకాలమునకు 1½ రెట్లు యదనపు భత్యము ఇవ్వవలెను. రాత్రి మకాం చేయవలసిన చోటులందు, ఎక్కువకాలము [illegible] చోటులందు విశ్రాంతిగృహములను నిర్మించుటకు యజమానులు ప్రయత్నించవలెను. ఒక నెల బోనసు నివ్వవలెను. ఇదిగాక, జీతమునుంచి 6¼% చొప్పున తీసికొని ప్రావిడెంట్ ఫండ్ [illegible] చేయవలెను. ఆ ఫండ్ లో నిర్ణయించిన సంవత్సరమునకు ½ నెల జీతము చొప్పున ఉచితముగా ఉద్యోగకాలమునకు కట్టు ఇవ్వవలెను. కాని ఇట్లు ఉచితముగానిచ్చు మొత్తము ఒకసంవత్సర జీతమునకు మించరాదు. ప్రివిలేజి శెలవు క్రింద 17 దినములను పండగ శెలవులక్రింద 17 దినములు, యనారోగ్యపు శెలవు 7 దినములును సంవత్సర మొత్తముమీద, జీతముతోపాటు, కార్మికులు తీసికొనవచ్చును. నేరారోపణ చేయుచుండగాని, వెలి కార్మికులకు ఆ ఆరోపణలకు సమాధానమిచ్చు యవకాశము నివ్వకుండగాగాని, ఉద్యోగమునుండి తీసివేయరాదు. నిపుణులుకాని కార్మికుల ఉద్యోగములను ఒక సంవత్సరమైనతర్వాత పర్మనెంటు చేయవలెను. నిపుణులైన కార్మికులు నాలుగు సంవత్సరములు రెగ్యులరుగా పనిచేసినమీదట, పర్మనెంటు చేయవలెను. ప్రతి బస్సునకు ఇద్దరు డ్రైవర్లు, ఇద్దరు కండక్టర్లు, ఒక క్లీనరు ఉండవలెను. క్లీనర్‌కు ఆరునెలల కొకసారి రెండు జతల యూనిఫారములను; డ్రైవర్, కండక్టర్లకు సంవత్సరమునకు రెండు జతలను ఇవ్వవలెను. ప్రతికంపెనీకి ఒక వైద్యుడుండవలెను. పెద్దకంపెనీలకు ప్రత్యేక వైద్యుడే గాక, ఆసుపత్రికూడా ఉండవలెను.

కాలికట్ వద్ద 5 గురు కమ్యూనిస్టుల వరణం

పోలీసు తో సంఘర్షణ

కాలికట్, మే 2: కుబ్బూరు గ్రామమందు కమ్యూనిస్టులకు పోలీసులకు యగు పోరాటము ఫలితముగ యైదుగురు కమ్యూనిస్టులు [illegible] యనుమానించబడిన వారిని పోలీసులు పట్టుకొనుటకు ప్రయత్నించగా, కమ్యూనిస్టులు [illegible] కర్రలతో పోలీసులపై దాడిచేసిరి; పోలీసులు కాల్పులు జరిపిరి. [illegible] 17 మంది కమ్యూనిస్టులను, 7 గురు స్త్రీలను యరెస్టుచేసి, గన్నులతోనూ పట్టుకొనిరి.

సాధించిన కార్యం చెప్పుకోదగ్గది

ఆంధ్ర
ముందుకి సాగుతుంది.

పందొమ్మిది వందల నలభైఏడులో కొత్త వ్యాపారం.

ఉన్న ఆస్తులు.. ఒక కోటి రూపాయలకి పైన పూర్తిచేసిన కొత్త వ్యాపారం ఒకటిన్నర కోట్లు.

అగ్ని ప్రమాదం, మోటారు, సముద్ర యానం మొదలయిన యితర సాధారణ భీమాలన్నీ కూడా చేస్తుంది.

ది ఆంధ్రా
ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.
హెడ్డాఫీసు: మచిలీపట్నం.

THE ANDHRA INSURANCE COMPANY LTD. MASULIPATAM

మద్రాసు బ్రాంచి: ఆంధ్ర ఇన్సూరెన్సు బిల్డింగు, 337, తంబుచెట్టివీధి, మద్రాసు.
ఇంకను, గుంటూరు, బెజవాడ, అనంతపురం, బరంపురం, సికింద్రాబాదు (దక్కన్)

ప్రకటన

వేలచిన్ని వి. సుబ్బారావుచెట్టి అండ్ సన్సు, ... అండ్ కో., ... అండ్ కో. ... బ్రాంచి, మద్రాసు ... వి. ... 1948 ఏప్రిల్ 1వ తేది ... శ్రీ వి. ...

కావలెను

ఆంధ్ర, దక్షిణమండలము దంతట మంచి ... ఏజంటు కావలయును. ... ధరఖాస్తు చేయవలెను.
VASANT INSURANCE Co., Ltd.,
Venkatarangam Pillai Street,
Triplicane, Madras.

ప్రకటన

పీపిల్సు ఇన్సూరెన్సు కంపెనీ, లి॥ "పీపిల్సు బిల్డింగు" ఫోర్టు, బొంబాయి.

బెజవాడలో ఒక సబ్ బ్రాంచి ... పీపిల్సు ఇన్సూరెన్సు కంపెనీ, లి॥ 30, మూర్ స్ట్రీట్, మద్రాసు 1.

... పీపిల్సు ఇన్సూరెన్సు కంపెనీ, లి॥ 30, మూర్ స్ట్రీట్, మద్రాసు 1.

ప్రకటన

కాజరీనా అండ్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు కంపెనీ, లిమిటెడ్. ...

... 1948వ ఏప్రిల్ 25వ ...

(సం) సి. జగన్మోహనరావు, ...
25-4-48.



బాగా పనిచేయుటకు
పెలికో
సెల్లింగ్ ప్లానులు
విక్రయదారులు:
... & కో, (మద్రాసు) లి॥
1/21, ...

ఆంధ్రుల ఐక్యము: మహాకవుల గ్రంథాలతోడ్పాటు.

శ్రీ కల్లూరి వీరభద్ర శాస్త్రిగారి ప్రసంగం

చెన్నపట్నం, మే 2: "ఆంధ్రనాయకులు, ఆంధ్రులు తమ ప్రతాపాన్ని గాక, ఆంధ్రవిజ్ఞాన దీప్తిని, సంస్కృతి విశాలస్వాన్ని ఇతరజాతులకు, సమస్త ప్రపంచానికి అందచేసిననాడే ఆంధ్రుల అభ్యున్నతి జగద్విదితమవుతుంది. దీనికను పైన మన మహాపురుషులను భావనచేసుకొని సంస్కరిస్తే వారి తోటలో కుటుంబ కర్తలు, సుగుణసంపత్తి మనకు లభించగలవు. భావన శుద్ధి ఉత్పత్తి. ఏక్షణంలో మనం ఐక్యంగా పోవో ఆ క్షణంనుంచి, ఘోరిన, పోరిన భాగవతం మనకు ఉన్న సర్వం. మనకు ఉత్సవాలతో అచ్చిన సంస్కారం" అని శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రిగారు ఆంధ్ర మహాసభ సంఘంవారు ... ఆంధ్రమహాకవుల ప్రశస్తి ... ప్రసంగించి ... ఆంధ్రమహాసభలో తొలి ఉపన్యాసం ... శ్రీ బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షత వహించిరి.

అధ్యక్షులు ఉపన్యాసకుని ... ఆంధ్ర మహాపురుషులను, కవులను ... ఆంధ్రుల విజ్ఞానం, సౌందర్యం, తెలుగు ... మహాపురుషుల సంస్కారం అవసరమనియు, ఆంధ్రులలో, ముఖ్యంగా చెన్న ...

నిజాం సరిహద్దు పరిస్థితి

పటేలుతో మద్రాసు మైసూరు ప్రధానుల సమాలోచన

ముస్సోరి, మే 1: మద్రాసు, మైసూరు ప్రధానులు, శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డి, శ్రీ కె. చెంగల్వరాయరెడ్డిగార్లు నేడుదయం సర్దార్ పటేలును ఇక్కడ వారి వసతిగృహంలో దర్శించారు. నిజాంసరిహద్దు పరిస్థితిని గురించి వారు సంప్రతించినట్లు తెలుస్తున్నది.

సంస్థానశాఖా కార్యదర్శి శ్రీ వి. పి. మీనన్, పాటియాలా మహారాజాగార్లు, కూడా నేడుదయం సర్దార్ పటేలును దర్శించారు.

నైజాం సరిహద్దులో రంగాగారి పర్యటన

న్యూఢిల్లీ, మే 1: కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఆచార్య యన్. జి. రంగాగారు నేడు ఇక్కడనుంచి బయలుదేరి బెజవాడ వెళ్ళుచున్నారు. వారు 20 రోజులు హైదరాబాదు సరిహద్దు ప్రాంతమును పర్యటించి, సరిహద్దులో పరిస్థితులను గురించి కాంగ్రెస్ కార్యవర్గానికి ఒక నివేదిక సమర్పించగలరని తెలియుచున్నది.

నిజాంనుంచి ప్రజల నిషేధాజ్ఞ కొరకు కోరిక

భారతనాయకుల ప్రసంగాలేనని నిజాం నైజాం మంత్రి

హైదరాబాదు, మే 1: ఈరోజు హైదరాబాదు ...

ఫ్రెంచి ఇండియా భవిష్యత్తు

ప్రజాప్రతినిధులసభలో తీర్మాన నిరాకరణ:

పుదుచ్చేరి, మే 1: భారతదేశము నందలి ఫ్రెంచి భూభాగములను ఇండియా భారత యూనియనులో కలిపివేయవలెనను సూచనను ఫ్రెంచి ఇండియా ప్రజాప్రతినిధిసభవారు నిన్న 27-10 ఓట్లతో నిరాకరించిరి. 7 గురు వోటుచేయలేదు. ఫ్రెంచిభూభాగములయందలి ప్రజలకు స్వయం నిర్ణయాధికారం ఇవ్వవలెనను ప్రతిసూచనను సభవారు అత్యధిక సంఖ్యాకమైన వోట్లతో ఆమోదించిరి. సభలో నున్న 37 గురిలో (మొత్తం సభ్యులసంఖ్య 44.) 34 గురు సూచనకు అనుకూలముగా వోటు చేసిరి. సభాధ్యక్షులుగ శ్రీ సి. బాలసుబ్రహ్మణ్యంగారు అగ్రాసనాధిపత్యము వహించిరి. ప్రేక్షకస్థానములు కిటకిటలాడుచుండెను.

కాంగ్రెసుపక్షనాయకుడును కారికల్ సభ్యుడును అగు యమ్. సెంథిల్ జీ వ ఫ్రెంచి భూభాగములు ఇండియా భారత యూనియనులో కలిసిపోవలెనను తీర్మానమును ప్రతిపాదించిరి. ఇంకా యిద్దరు కాంగ్రెసు వారలు, ప్యారిస్‌నందలి ఫ్రెంచి పార్లమెంటులో ఫ్రెంచి ఇండియా ప్రతినిధి శ్రీ వి. సుబ్బయ్యగారితోసహా కమ్యూనిస్టుపార్టీ సభ్యులు అందరు తీర్మానమును సమర్థించిరి. ...

హైస్కూళ్లలో సంస్కృత భాషాబోధనావశ్యకత

రాష్ట్ర ఉపాధ్యాయపండిత పరిషత్తు తీర్మానం

నెల్లూరు, ఏప్రిల్ 28: "భారతదేశము లోని అన్ని భాషల విజ్ఞానమును సంపాదించుటకు సంస్కృతభాషను అభ్యసించుట అవశ్యకము. కాబట్టి ప్రతిహైస్కూలులోను 1వ ఫారము నుండి సంస్కృతమును వారమునకు 5 పీరియడ్లు చొప్పున తప్పనిసరిగా బోధించవలెను. కళాశాల విద్యార్థులకు కూడ సంస్కృతమును తప్పనిసరిగా బోధించవలెనని యీ సభవారు అభిప్రాయపడుచున్నారు." అన్న తీర్మానమును మొన్న సాయంకాలం రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ యాజమాన్యమున యిక్కడ జరిగిన బహిరంగసభలో పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ డి. వెంకటసుబ్బయ్యగారు ప్రతిపాదించిరి. సభకు శ్రీ టి. వి. శివరామయ్యగారు అధ్యక్షత వహించిరి. తీర్మానమును ప్రతిపాదించిన వారు తీర్మానమును గురించి విపులంగా ప్రసంగించిరి. జె. పురుషోత్తం, కె. సుబ్బరామయ్య, జి. రామచంద్ర(శాస్త్రి), లింగన్న సోమయాజి, రంగనాథాచార్యులుగార్లు ప్రసంగించిన పిదప తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడెను. సంస్కృత భాషావ్యాప్తికి శ్రీ జె. పురుషోత్తంగారు చేయుచున్న కృషికి మెచ్చి, ఒకరు శ్రీ ఐ. శ్రీకృష్ణయ్యగారు రు 100 లను బహూకరించిరి. నెల్లూరులో ఒక సంస్కృతపరిషత్తును ఏర్పాటుచేయవలెనని కూడా తీర్మానించిరి. (స్వ. వి.)

నల్లెరవారిసత్రంలో అగ్నిప్రమాదం

...

చీరాల ఐ. ఎల్. టి. డి. కంపెనీ కార్మికుల యూనియన్

...

కారంచేడులో బాలికల హైస్కూలు

...

మైసూరు పైన్యాకులు

...

పోలీసులపై దౌర్జన్యం: మరిద్దరి అరెస్టు

...

గ్రంథాలయ భవన శంకుస్థాపన

...

మద్రాసు రేడియో

మంగళవారం, మే 4

మద్రాసు 2:

ఉ. 7-0 స్వాగతం 7-10 తెలుగులో వార్తలు. 7-20 రికార్డులు. 7-30 నాదమునిని 8-0 ఇంగ్లీషులో వార్తలు. 8-15 రికార్డులు. 8-30 ఇ. వి. దుర్గ 9-0 ముగింపు.

మ. 12-30 యం. శారదాంబ వీణ. 1-0 మహిళావాణివలి 1-30 ఇంగ్లీషులో వార్తలు. 1-40 రికార్డులు. 2-0 సారంగి 2-5 తెలుగులో వార్తలు. 2-15 టి. పి. రాజగోపాలన్ 2-45 రికార్డులు. 3-0 ముగింపు.

సా. 4-0 శాంతాబాయి మాధవరావు 4-30 రికార్డులు. 5-0 ముగింపు.

సా. 5-30 ఆర్ యస్. కృష్ణమాచారి ఫిడేలు. 6-0 ఇంగ్లీషులో వార్తలు. 6-10 స్థానిక ప్రకటనలు. 6-20 మళయాళంలో వార్తలు. 6-30 గ్రామస్థులకు 7-15 తెలుగులో వార్తలు. 7-30 సరళ స్వరసాయము— యం. లక్ష్మీనారాయణ 7-45 కంఠకోయం రాజమాణిక్యంపిళ్ళై ఫిడేలు. 9-0 ఇంగ్లీషులో వార్తలు. 9-15 తమిళనాటిక 9-30 రికార్డులు. (మద్రాసు 1లో బి. బి. సి. వార్తలు) 9-40 పి. బి. కృష్ణమూర్తి 10-0 నాగస్వరం రికార్డులు 10-30 ముగింపు.

బొంబాయిరేడియో (244 మీటర్లు) ఉ. 8-45—9-30 గణపతిరావు మహిళా గాత్రం రాత్రి 10-20—11-0 డి. ఆర్ నింబర్గి గాత్రం.

కలకత్తా రేడియో (370-4 మీటర్లు) రాత్రి 10-0 రతన్ ఛటర్జీ ఖయాల్.

లక్నో రేడియో (293-5 మీటర్లు) సా. 5-35—6-0 ముజాఫిర్ నయాజీ ఖయాల్. రాత్రి 7-45—8-0 గాంధీవాద ఆదర్శాలనుగురించి సంయుక్తరాష్ట్ర విద్యాశాఖామంత్రి సంపూర్ణానందగారి హిందీ ప్రసంగం.

(పాట్నా రేడియో 265-3 మీటర్లు) రాత్రి 8-0 ఉపేంద్ర ప్రసాద శర్మ, దేవదత్త చిత్రకార్, సుధా సింహాగార్ల సంగీత సభ. 9-30 బిహారిరాష్ట్ర "లోకగీతాలు"

తిరుచినాపల్లి రేడియో (395-8 మీటర్లు) ఉ. 8-30, సా. 1-40, సా. 2-5 పి. ఆర్ యస్. మణి వేణుగానం.

అమ్మకము

కొండపల్లి ... యార్డునద్ద 16 ... పీసెస్ ఐరన్ ... 1948వ సం॥ మే 10వ తేది సోమవారము ఉదయము 10 గంటలకు బహిరంగ వేలములో అమ్మబడును.
చీఫ్ కమర్షియల్ మేనేజరు
హెచ్. ఇ. హెచ్. నైజామ్స్ స్టేట్ రైల్వే

రు 50/-లు యీనాము బహుమానము

26-4-48 తేదీ రాత్రి ...దారు—రాజమండ్రి ... జరుగు ... నర్లగంగాచలం & ... సుబ్బారావుగార్ల పేరున ... చిత్తా ... బట్ట ... కలిగిన ... పోయినవి. అది మాకు అందజేసినవారికి యీనాము బహుమానము ఇవ్వబడును.
కొనకళ్ల గంగాచలం ...
27-4-48. తాడేపల్లిగూడెం

తగ్గింపు ధర రు. 16/12.



మాడల్ నెం. 876

స్విస్ మేడ్, రాళ్ళు అమర్చిన వాచీలు. బొమ్మలో చూపినమాదిరి ఆకారము. 2 ఏండ్లు గ్యారంటీ.

13 సైజ్ గుండ్రం/చతురం ఆకారము	రు 16/12
డిటో మేలిరకము	రు 20/-
డిటో సెంటర్ సెకండ్‌తో	రు 22/8-
5to7 రాళ్ళు, దబ్లపచ్చ ఆకారము	రు 24/-
డిటో చిన్నది 9¼" సైజు	రు 28/-
డిటో సెంటర్ సెకండ్‌తో	రు 32/-
7 రాళ్ళు బల్లపరుపు రోల్డుగోల్డు	రు 48/-
15 డిటో బల్లపరుపు క్రోమియంకేసు	రు 37/-
డిటో చిన్నది 9¼" సైజు	రు 45/-
16 రాళ్ళు రోల్డుగోల్డు కేసు	రు 60/-

"టొంన్యులర్" లేక వంపు ఆకారము

5 రాళ్ళు క్రోం రు. 35/- రోల్డుగోల్డు రు 52/-
15 రాళ్ళు క్రోం రు 65/- రోల్డుగోల్డు రు 80/-
అలారం టైంపీసు రు. 18/- మేలిరకం రు 22/
బిగ్ బెన్ (యుఎస్ఎ) రేడియం డయలు రు 55/-
ఏ రెండు వాచీల ఆర్డరుపైనైనా ఒక "రాజా" ఫౌంటెన్‌పెన్ ఉచితము. పోస్టేజి అదనము.
YOUNG INDIA WATCH CO., (R/3)
Post Box No. 6744, Calcutta.



మహోమెన్స్ పిల్సు

అసలైన దాంపత్య సౌఖ్యమునకు

"హానిలేకయే చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. చిన్నలు పెద్దలుకూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణ భోజనమునకు పదిమాత్రలుగల ఒక పెట్టె చాలును ఏ వయసులో నైన, ఏ సమయాన గూడ ఒక మోతాదు యిచ్చినప్పటికి అద్భుతంగా గుణ మిచ్చును. "మహోమెన్స్ పిల్సు" అనగా ... గ్యారంటీ మహోమెన్స్ నైట్ పిల్సు - ఈనాడే తిసికొనుట ప్రారంభించి, నిండు యౌవనపు దాంపత్యసౌఖ్యము నెందుకు పొందకూడదు. ధర పెట్టె 1-8 రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అంగడి పెద్ద కెమిస్టులవద్ద దొరకును.
ఏజంట్లు: అప్పా అండ్ కో., 283, మైనాబజారురోడ్డు, మద్రాసు.

పసిపిల్లల లివర్ స్ప్లీను వ్యాధులకు
జమ్మివారి
లివర్ క్యూరును
మించినదేదీ లేదు.
లివర్ వ్యాధులందు సాధారణ కేసులలోనూ, ముదిరిన కేసులలోనూ గూడ నిశ్చయముగ గుణము నిచ్చి వ్యాధి నివారణ చేయుటలో 38 సంవత్సరాల నుండి కీర్తి గాంచినది.
జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
మైలాపూరు మద్రాసు, (ఫోన్ నెం॥ 8188)
కలకత్తా, బొంబాయి, లక్నో, బెంగుళూరు, తిరుచినాపల్లి, బెజవాడ, విజయనగరం.
ADARTS J. 239 Telugu

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T. Madras.